



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
జూలై 10, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## బరాజ్‌లు కూలితే బాధ్యులెవరు?

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మేడిగడ్డ నుంచి నీళ్లు తరలించాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు**

**కానీ కాళేశ్వరం కట్టడాలు ప్రమాదకరంగా ఉన్నట్టు ఎన్డీఎస్ఏ తేల్చింది**

**వాటిలో నీళ్లు నింపితే కూలిపోయే ప్రమాదం ఉంది...**

**44 గ్రామాలు,సమ్మక్క బరాజ్ కొట్టుకుపోతాయి**

హైదరాబాద్: 'మేడిగడ్డ బరాజ్ నుంచి నీళ్లను ఎందుకు ఎత్తిపోయడం లేదని బీఆర్ఎస్ నేతలు పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నట్టు ఎన్డీఎస్ఏ తేల్చిం ది. ఆ కట్టడాలు ఇంకా ప్రమాదకరంగానే ఉన్నాయని, వాటిలో నీళ్లను నింపవద్దని సూచించింది. బరాజ్‌లలో నీళ్లు నింపితే అవి కూలిపోయి దిగువన ఉన్న 44 గ్రామాలతో పాటు సమ్మక్క సారక్క బరాజ్ కొట్టుకుపోతాయ్. భద్రాచలం ఆలయం, పట్టణం ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. బరాజ్‌లు కూలితే ఎవరు బాధ్యులు?'అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఏపీ కృష్ణా జలాల అక్రమ తరలింపు, తప్పుడు నిర్ణయంతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణం అనే అంశాలపై బుధవారం ప్రజాభవన్‌లో ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మాట్లాడారు. 'రూ.38 వేల కోట్ల అంచనాలతో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తితో రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు

(మిగతా 2వ పేజీలో)

# ఫామ్‌హౌస్‌కే వస్తా

**ప్రాజెక్టులపై ఎర్రవల్లిలోనే చర్చిద్దాం**

**అక్కడే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం.. మంత్రులందరినీ పంపిస్తా**

**కాదు..కూడదంటే నేను కూడా వస్తా నాకేమీ భేషజాలులేవు..**

**కెసిఆర్ నాకంటే సీనియర్ ఆయన ఆరోగ్యంగా ఉండాలి..**

**ప్రజలకు ఉపయోగపడాలి అసెంబ్లీలో చర్చకు వస్తానన్నా సిద్ధమే**

**సభను హుందాగా నడుపుతానని హామీ ఇస్తున్నా**

**ఎవరి గౌరవానికీ భంగం కలిగించం**

**తేదీ,సమయం కెసిఆర్ నిర్ణయించి చెప్పాలి**

**నదీజలాల్లో రాష్ట్ర హక్కులను వదులుకోం**

కృష్ణా నదీ జలాల ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: కృష్ణా,గోదావరి నదీ జలాలవినియో గం, తెలంగాణ హక్కులపై కూలంకషంగా అసెంబ్లీ వేదికగా చర్చించేందుకు ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్‌కు అభ్యంతరం ఏదైనా ఉంటే ఆయన ఉండే ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వద్దకు వెళ్లి చర్చించేందుకు త నకు ఎలాంటి అభ్యంతరం లేదని ముఖమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తాజా గా సవాల్ విసిరారు. బుధవారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో కృష్ణా నదీ జలాల పవర్ పాయింట్ ప్ర జెంటేషన్ లో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షనేత హెూదా లో కెసిఆర్ అసెంబ్లీ స్పీకర్ కు లేఖరాస్తే శాసనసభ సమావేశాలు ఎప్పుడైనా ఏర్పాటుచేసి చ ర్చించేందుకు సిద్దంగా ఉన్నమని స్పష్టం చేశారు. సుధీర్ఘంగా నల భై ఏళ్ల రాజకీ య అనుభవం కలిగిన కెసిఆర్ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటాం, ఆయనసూచనలు తెలంగాణకు ప్ర యోజ నం చేకూరుతాయంటే వాటిని స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సి ద్ధంగా ఉందన్నారు. నీటిపారుదల హితవుపలికారు. "పదేండ్లు అధికారంలో కెసిఆర్ ఉన్నారు, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలి, తేదీని ఖరారు చేయండి, మీ ఆరోగ్యం సహకరించకుంటే ఎర్రవల్లిలో చర్చపెట్టండి, మా మంత్రులను, అధికారుల ను పంపిస్తా, అదీ కూడా కాదు కూడదు అంటే ముఖ్యమంత్రిగా నేనే వస్తా" నని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉ మ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టుల్లో ఏ ఒక్క ప్రా జెక్టునైనా పూర్తి చేశారా ? కెసిఆర్ సమాధానం చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందన్న కెసిఆర్, తెలంగాణ ఏర్పడిన తర్వాత తన పాలనలో పెండింగ్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఏ ఒక్క పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం వల్లే రాష్ట్రానికి రావాల్సిన హక్కులు రాకపోగా, ద్రోహం చేశారని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కృష్ణా నదీ జలాల్లో ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు చేసిన అన్యాయం కంటే పదేండ్ల కెసిఆర్ పాలనలో వెయ్యి రేట్లు తెలంగాణకు నష్టం జరిగిందని దుయ్యబట్టారు. దీనికి శిక్షించాల్సిన పరిస్థితి వస్తే ఉమ్మడి రాష్ట్ర పాలకులను ఒక్క కొరడా దెబ్బ కొట్టాల్సి వస్తే, పదేండ్లు పాలించిన కెసీఆర్ ను వంద కొరడా దెబ్బలు కొట్టాల్సి వస్తుందన్నారు.

**మాపై బురదచల్లే ప్రయత్నం**

రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కుల కోసం తమ ప్రభుత్వం పోరాటం చేస్తుంటే తమనిజాయితీపై బురద చల్లే ప్రయత్నం బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవని గతంలో కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ ఆ విధంగా ఆయన ఎలా మాట్లాడుతారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంతర్జాతీయ జలవిధానం ప్రకారంగా ఒక బేసిన్‌లో అవసరాలు తీరిన తర్వాతనే మరొక బేసిన్‌లోకి నీటిని తీసుకువెళ్లాలని చెబుతోందన్నారు. పక్కరాష్ట్రం పక్షాన వకాల్తా పుచ్చుకోవడానికి కెసిఆర్ ఏమైనా వారికి పాలేరుగా మారారా ? అని

(మిగతా 2వ పేజీలో)

## కలిసి సాగుదాం.. ప్రగతి సాధిద్దాం..



**నమీబియాకు ప్రధాని మోదీ పిలుపు**

**పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగం**



## హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ అరెస్టు

## నిజాలు చెప్పే దమ్ము లేదు

**పీపీటీల పేరిట అజ్ఞానాన్ని చాటుకున్న సీఎం, మంత్రులు**

**ఎన్నిసార్లు వాస్తవాలు చెప్పినా.. అవే తప్పుడు మాటలు**

**చర్చకు పిలిచే దమ్ము లేక ప్రజాభవన్‌లో సొంత సమావేశం**

**గౌరవానికి భంగం**

**కలిగించినందుకు ప్రివిలేజ్ మోషన్ ఇస్తాం: హరీశ్**



హైదరాబాద్: సాగునీటి రంగంపై చర్చకు రావాలంటూ రంకెలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌లో బుధవారం నిర్వ హించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎందుకు ఆహ్వానించలేదని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ఆహ్వానించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించినందుకు స్పీకర్, శాసనమండలి చైర్మన్‌కు ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని హరీశ్‌రావు ప్రకటించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అబద్ధాల పుట్ట అంటూ బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం సవాలులో నిజాయితీ ఉంటే బీఆర్ఎస్‌ను కూడా ఆహ్వానించి ఉండేవారన్నారు. 'ఐదు దశాబ్దాలుగా తెలంగాణ నీటి హక్కులను కాలరాసి, గోదావరి, కృష్ణాలో తెలంగాణ వాటాను ఆంధ్రకు అప్పజెప్పిన కాంగ్రెస్‌ను కొట్టేందుకు

(మిగతా 2వ పేజీలో)



## గుజరాత్‌లో ఘోరం

**కుప్పకూలిన వడోదర-ఆనంద్ వంతెన**

**నదిలో పడి 13 మంది సజీవ సమాధి.. పలువురికి గాయాలు**

**నదీప్రవాహంలో కొట్టుకుపోయిన పలు వాహనాలు**

**ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు**

## కల్తీ కల్లుకు మరో నలుగురు బలి

**ఆరుకు చేరిన మృతుల సంఖ్య.. ఆస్పత్రుల్లో 32 మందికి చికిత్స**

**వీరిలో నలుగురి పరిస్థితి విషమం .. కల్లు దుకాణం నిర్వాహకుల అరెస్టు**

**బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి**

హైదరాబాద్: కల్తీ కల్లు మృతులు, బాధితులు అంతకంతకూ పెరుగుతున్నారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్ కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు సేవించినవారిలో మూడు రోజుల క్రితం ఇద్దరు మరణించగా, బుధవారం మరో నలుగురు మృతిచెందారు. బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. బుధవారం రాత్రి వరకు 31 మంది నిమ్స్‌లో, రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కల్తీ కల్లు తాగి బొజ్జయ్య, నారమ్మ అనే వ్యక్తులు సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం సీతారాం (47) అనే వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. హైదర్‌నగర్‌కు చెందిన స్వరూప (61) సాయంత్రం

(మిగతా 2వ పేజీలో)






## విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మధ్యన భోజన విరామ సమయంలో ధర్నా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 07 : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ వ్యతిరేక విధానాలకు విరుద్ధంగా కేంద్ర విద్యుత్ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నాలో డివిజనల్ ఇంజనీర్ డిఎస్ మల్లికార్జున గారు మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ ఏకమై పోరాటం చేయాలని ప్రైవేటు సంస్థలు విద్యుత్ సంస్థల నిర్వహణ చేయడం సాధ్యం కాని పని అని ఒరిస్సాలో విద్యుత్ సంస్థలు ప్రైవేటీకరణ చేసినప్పుడు జరిగిన పరిణామాలు అందరికీ తెలుసునని అందుకోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో 1104 యూనియన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున బోయ మల్లేష్, జే. నరసింహ, 327 యూనియన్ తరపున విజయ్ కుమార్ నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమంలో పి.తిరుమలయ్య మీర్జా షకీల్ బేగ్, సురేందర్ రెడ్డి అశోక్ అక్బర్ సంతోష్ రెడ్డి కృష్ణారెడ్డి సురేష్ ,యస్. సత్యనారాయణ , మిస్బావుద్దిన్ మల్లేష్ వెంకటేష్ నరసింహ శ్రీనివాస్, జాంగిర్ సత్తిరెడ్డి వెంకటాచారి,రాములు, రామాంజనేయులు పి.విశాల జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అనిత విజయ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు



## బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్ గా గట్టు మొగలయ్య


వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 09 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామ నివాసి తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య ముదిరాజ్ నియమించడం జరిగింది.తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమిస్తున్న బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం నావంతు కృషి చేస్తానని తెలుపుతు ఇట్టి ఎన్నికకు సహకరించిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర సమన్వయకర్త బంధారపు నరసయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు జెట్ట కృష్ణ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలపడం జరిగింది..

## ప్రతి విద్యార్థి తమ గురువుల పట్ల భక్తి భావనతో మెలగాలి!

### ::: స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నాటి నుంచి నేటి వరకు హిందూ సనాతన ధర్మం లో గురువుని దేవుడితో సమానంగా భావిస్తారు, పూజిస్తారు. ప్రతి ఏడాది ఆషాఢమాసం శుక్లపక్ష పౌర్ణమి రోజు గురు పౌర్ణమి పండుగని ఘనంగా జరుపుకుంటారు. ఈ ఏడాది జూలై 10వ తేదీన జరుపుకోనున్నారు. ఈ గురు పూర్ణిమ రోజు గురువులను పూజించి వారి ఆశీస్సులను తీసుకోవడం ఆనవాయితీ. వేదాలను రచించిన వేద వ్యాసుడు కూడా ఆషాఢ పూర్ణిమ రోజున జన్మించాడని ప్రతీతి. అందుకే ఈ రోజు వేదవ్యాసుని జయంతిగా కూడా జరుపుకుంటారు. ప్రతి విద్యార్థి తమ గురువుల పట్ల భక్తి భావనతో ఉండాలని తెలిపారు రాపర్తి సురేష్ గౌడ్



## గంజాయి సేవించి ఇద్దరు యువకులు నేషనల్ హైవేపై అర్ధరాత్రి హల్చల్

మిర్యాలగూడ , జూలై 9:-(వార్తమిర్రర్) : సోమవారం రాత్రి 9 గంటల సమయంలో గూడూరు గ్రామంలో ఒక యాక్సిడెంట్ జరుగగా అ సమయములో రోడ్డుపై గొడవ చేయడంతో గూడూరు మాజీ సర్పంచ్ యువకునికి సర్దిచెప్పి పంపించి వెయగా, తనను సర్దిచెప్పిన విషయం మనసులో పెట్టుకొని నీ అంతు చూస్తానని చెప్పి వెళ్ళి ఒక గంట తరవాత తిరిగి అతని స్నేహితుడినితో కలిసి గూడూరు మాజీ సర్పంచ్ ను చంపాలని ఉద్దేశంతో దాడి చేయుటకు ప్రయత్నించిగా, దానిని గ్రామస్తులు ప్రతిఘటించారు .ఆ తర్వాత యువకులు స్టేట్హైవే-2 నార్కట్పల్లి అద్దంకి హైవే పైన వచ్చి పోయే వాహనాలు అడ్డగించి అద్దాలను చేతులతో కొట్టడం ద్వారా వారికి గాయాలు కావడంతో ఈ విషయములో గూడూరు మాజీ సర్పంచ్ నూకపంగు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి పైన కేసు నమోదు చేశామని,తర్వాత బీభత్సం సృష్టించిన వారిలో నుండి ఒక యువకుడిని అదుపులోకి తీసుకొని గంజాయి టెస్టింగ్ కిట్ల ద్వారా టెస్ట్ చేయగా అట్టి యువకునికి గంజాయి నెగిటివ్ రిజల్ట్ వచ్చినదని ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. అనంతరం యువకుడిని మాజీ సర్పంచ్ ను చంపాలని ఉద్దేశంతో దాడి చేసి రోడ్డు పైన వచ్చి పోయే వాహనాలు అడ్డగించి ధ్వంసం చేసి బీభత్సం సృష్టించిన నేరంపై యువకుడిని నల్లగొండ జేజేబి కోర్టులో హాజరు పరచామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పైన చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దేవరకొండ లో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు




దేవరకొండ జూలై 09 వార్త మిర్రర్ :: దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి రాపాక సాయి మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు తో ప్రారంభమైన విద్యార్థి సంఘం 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది. జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని మరియు అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు. స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తున్న అన్నారు, ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ భావన నింపడానికి ఏబీవీపీ ఉన్నప్పుడు పనిచేస్తుందని అన్నారు, మరొకసారి విద్యార్థులందరికీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ గోపీచంద్, నగర జాయింట్ సెక్రెటరీ యలమల హేమ సుందర్, నరేష్, రాకేష్, సాయి, కావ్య, శ్రావణి, శిరీష, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ సంస్థలను ప్రైవేటుపరం చేయద్దని విద్యుత్ శాఖ జేఏసీ ధర్నా

మిర్యాలగూడ , జూలై 9:-(వార్తమిర్రర్) : విద్యుత్ సంస్థలను ప్రైవేటు పరం చేయ వద్దని విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగుల జెఏసీ పిలుపు మేరకు బుధవారం స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు అధికారులు, సిబ్బంది నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ శాఖను ప్రైవేటు పరం చేయాలన్న ఆలోచన విరమించాలని కోరారు. ఉద్యోగ కార్మిక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసాచారి, అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ కె.రవికుమార్, ఎఇలు రవీందర్ రెడ్డి, అమర్ సింగ్, నవీన్, ఉద్యోగ సంఘాల నాయకులు కే.విజయకుమార్, రాజేశ్వరరావు లున్నారు.




## సహకార రంగాన్ని ప్రైవేటీకరణను ప్రభుత్వం విరమించుకోవాలి: డిసిసిబి ఉద్యోగులు

మిర్యాలగూడ , జులై 9:-(వార్తమిర్రర్) : సహకార రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా తీసుకెళుతున్న ప్రభుత్వ విధానాలను తక్షణం నిలిపి వేయాలని నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మిర్యాలగూడ శాఖ మేనేజర్ కందుకూరు అలివేలు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బ్యాంకు ఉద్యోగులు సిబ్బంది పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ తెలంగాణ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ (టిసిసిబిఈఏ) ఆధ్వర్యంలో బ్యాంక్ ఉద్యోగులు సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. సహకార సంఘాలపై ఆదాయ పన్ను చట్టాలను రద్దు చేయాలని, ఆర్బిఐ విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. సహకార బ్యాంకులలో రెండు అంచెల విధానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు పరంగి కర్ణాకర్, భూక్య కోటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ లో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు



దేవరకొండ జూలై 09 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి రాపాక సాయి మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు తో ప్రారంభమైన విద్యార్థి సంఘం 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది. జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని మరియు అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు. స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తున్న అన్నారు, ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఉన్నప్పుడు పనిచేస్తుందని అన్నారు, మరొకసారి విద్యార్థులందరికీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ గోపీచంద్, నగర జాయింట్ సెక్రెటరీ యలమల హేమ సుందర్, నరేష్, రాకేష్, సాయి, కావ్య, శ్రావణి, శిరీష, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన అంగన్వాడీలకు రేమన్వేషన్ వెంటనే చెల్లించాలి

మిర్యాలగూడ , జూలై 9:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని సమగ్ర కుటుంబ నిర్వహించిన తాలూకు డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ జీ. శ్రీనివాస్ కు వినతిపత్రం బుధవారం సమర్పించారు. సర్వేకు ముందు ఒకొక్క టీచర్ కురాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్వే నిర్వహించిన అంగన్వాడి టీచర్స్ కు పది వేల రూపాయల చొప్పున ఇస్తామని చెప్పారని వారన్నారు. అన్ని జిల్లాల్లో చెల్లించారని వారు పేర్కొన్నారు. సంవత్సరాలు గడిచిన నేటి వరకు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటి సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, ఎం.ప్రమీల, డి.రాణి, ఎం.లింగమ్మ, జి.ఝాన్సీరాణి, సునీత, ఎం.నాగమణి, ఏ.మంగమ్మ, ధనలక్ష్మి, భారతి, విజయలక్ష్మి, జూలకంటి మల్లీశ్వరిలు పాల్గొన్నారు.



## ధర్మకర్తగా రెండవ సారి నియమించబడ్డ ఉరుమడ్ల వాసుకు ఘనసన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 9 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఉరుమడ్ల వాసు శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం కు రెండోసారి ధర్మకర్తగా నియమితులు అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అల్లిపూర్ గ్రామ ప్రజలు శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవ స్థానం కు వెళ్లి ఉరుమడ్ల వాసు ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల భూమయ్య, అనుమల్ల మల్లేశం, వెంకటేశ్వర్లు (అడ్వకేట్), భూమయ్య, అత్తినేని రాజన్న, బొమ్మకంటి రాజేశం పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 9.... దేశవ్యాప్త కార్మికుల సర్వత్రిక సమ్మె లో భాగంగా సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక సమ్మెలో (డిజె కెవి) జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన 4లేబర్ కోడ్లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ తో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలన్నీటిని కూడా కలుపుకొని దేశంలో చేపడుతున్న సమ్మెను తాము స్వాగతిస్తున్నామన్నారు. దేశం లోని 28, 29 రాష్ట్రాలలో అన్ని రంగాలలో సంఘటిత అసంఘటిత రంగాలలో అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సమాన పనికి సమాన వేతనం సమాన హక్కుల సమస్యలపై పెద్ద ఎత్తున కార్మికులందరినీ కూడా ఏకం చేసి ఐకమత్యంగా అందరం కలిసి బాగస్వాములమై ముందడుగు వేశారని తెలిపారు. ఇండస్ట్రియల్ ఏరియా పరిధిలో ఉన్న జీవీకే కంపెనీ, షాహి ఎక్స్పోర్ట్స్ కంపెనీ, ఇలా కొన్ని కార్పొరేట్ కంపెనీలలో బందును పాటించకుండా కార్మికులతో పనిచేయించుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశవ్యాప్త సమ్మె రోజు కూడా సర్వత్రిక సమ్మె రోజు కూడా కొన్ని కంపెనీల యజమానులు సహకరించకుండా సపోర్ట్ చేయకుండా కార్మికుల అభివృద్ధి కోసం హక్కుల కోసం పెట్టిన దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెకు సహకరిచకుండా బందురోజు కూడా కార్మికుల శ్రమ దోచుకోవడం ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నాలు చేస్తూ ఇండస్ట్రియల్




ప్రాంతాల్లో లో పలు కంపెనీలని బంద్ చేయించడం జరిగిందన్నారు. ఇదే కాదు ఈ దేశంలో కార్మికుల హక్కుల కోసం వాళ్ళ అభివృద్ధి కోసం స్వేచ్ఛా స్వతంత్రాల కోసం ఇంకా ఎన్ని ఉద్యమాలైనా చేస్తాం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వైఖరిపై మీయొక్క ఆలోచనలు మార్చుకోవాలని చెప్పి వారి అభివృద్ధికి సహకరించాలని దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జరమేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికులను ఆర్థికంగా బలపరచాలని చెప్పి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ఈ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేశరని పేర్కొన్నారు.

# వేలాది కుటుంబాలకు వెలుగునిస్తున్న ఐక్యత పౌండేషన్

**700 మందికి కంటి పరీక్షలు నిర్వహణ**

**35 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక**

**350 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి**





కల్వకుర్తి జూలై 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య సందర్శించిన తదనతంరం మాట్లాడుతూ ఒక వ్యక్తి కంటి చూపు,ఒక కుటుంబాన్ని నడిపించే వెలుగైతుందని నింపుతుందని,ఈ మధ్య కాలంలో కంటి సర్జరీలు,కంటి పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న పరిస్థితి అని,ప్రతి కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల మూలంగా కంటి వైద్యం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఉద్దేశ్యంతో,ప్రతి పేదవాడికి కంటి సమస్యను పరిష్కరించే సంకల్పంలో బాగంగానే...ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామనిబుధవారం నాడు సందర్శించగా,2900 కి పైగా కంటి పరీక్షలు,వారిలో 155 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీక,1550 కి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తూ,మరో రెండు రోజులు(శుక్రవారం వరకు)సమయం ఉందని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకొని తమ కంటి సమస్యలు తొలగించుకునే ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోశంకర నేత్రాలయ డా.అలెక్స్ తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్,రఘు,శ్రీపతి, శేఖర్, రాఘవెంధర్,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

**రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తక్షణం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు.బుధవారం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన వందలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి భువనగిరి చౌరస్తాలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించిన అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేసి నెలవారి కనీస పెన్షన్ రూ. 9 అందించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలకు సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, జాతీయ పెన్షన్ పథకం, ఏకీకృత పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని అన్నారు. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులకు సంబంధించిన పరిమితులన్నింటినీ తొలగించాలనీ, గ్రాట్యుటీ పరిమాణాన్ని పెంచాలని కోరారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలకు దరఖాస్తు చేసిన 45 రోజుల్లో రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం, మందులు, వ్యవసాయ వనరులు, యంత్రాలు వంటి అత్యవసర వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని, ఆహార భద్రతకు హామీ ఇచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చాలని డిమాండ్ చేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాద్ విష్ణు రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్ మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ అంజమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు స్వామి, శంకర్ ఉపేందర్, అంగన్వాడి ఉద్యోగులు వసంత పారిజాత శోభ కవిత, భవన నిర్మాణ సంఘం నాయకులు లింగయ్య నరేష్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు సత్తయ్య ధనుంజయ, ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, సిఐటి నాయకులు బుగ్గ లక్ష్మయ్య, గూడూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కల్వకర్తి లో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం





కల్వకుర్తి జూలై 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కల్వకర్తి లో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలు నిర్వహించారు .సౌమ్య చేతుల మీదగా జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ మాట్లాడుతూ దేశంలో 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ప్రొఫెసర్ చె ప్రారంభమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలో కొన్ని లక్షల సభ్యత్వలతో విద్యార్థుల సమస్యల పై పోరాడుతున్న ఏకైక విద్యాసంస్థ ఏబీవీపీ నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల సెంటర్లలో మరియు ప్రతి హై స్కూల్ సెంటర్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అదే విధంగా 1947 తర్వాత జాతీయ జెండా కోసం ఏ ఒక్క వ్యక్తి కూడా ప్రాణాలర్పించిన చరిత్ర లేదు. కానీ ఏబీవీపీ కార్యకర్త సామా జగన్మోహన్ రెడ్డి వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి ఉత్సవాలు జరుపుతుండగా అక్కడికి వచ్చినటువంటి నక్సలైట్లు ఆ యొక్క జాతీయ జెండాను దించి నల్ల జెండా ఎగరవేయడం జరిగింది. ఇది చూసిన ఏబీవీపీ కార్యకర్త వారితో పోరాడి నల్లజెండాను దించి జాతీయ జెండా ఎగరవేశాడు. అదేవిధంగా విశ్వవిద్యాలయాల్లో నక్సలైట్లు ఎంతోమంది తీవ్రవాద సంస్థల కు చెందినటువంటి వ్యక్తులు విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి విద్యార్థులను పాటలతో ఆటలతో ప్రేరేపించి వారిని నక్సలిజం వైపు అడవి బాట పట్టించడం జరిగింది దీనిని అడ్డుకున్నటువంటి కల్వకుర్తి వాసి అయిన నేరేడు చంద్రారెడ్డి, కృష్ణా వర్ధన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో హాస్టల్లో ఉన్నటువంటి కార్యకర్తల పై కాల్పులు జరిపి చంపడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ నగర సంయుక్త కార్యదర్శిలు మోహన్ హరికృష్ణ పూర్వ కార్యకర్తలు విద్యార్థి నాయకులు అలాగే వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇతర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కార్మికులను శ్రమదోపిడి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చే కార్మికులను అనిచే ప్రయత్నం చేస్తుంది సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికుల పొట్ట కొడుతున్నారని 42 కార్మిక చట్టాలను రద్దు చేసే వాటి స్థానంలో నాలుగు కోట్లను తెచ్చి కార్మిక వర్గాన్ని అణిచివేతకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని బుధవారం నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని చందానగర్ మున్సిపల్ ఆఫీస్ దగ్గరనుండి ర్యాలీలో ఐ ఎన్ టి యు సి, ఎ ఐ టి యు సి, సి ఐ టి యు సి కార్మిక నాయకుల , ఐ ఎన్ టి యు సి శేరిలింగంపల్లి జోన్ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అంగన్వాడీ కార్మికులు ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తార్నాక ప్రధాన రోడ్డు... ఫుట్పాత్ లపై పై వెలసిన చిరు వ్యాపారలతో ప్రజలకు ఇబ్బందులు... డిప్యూటీ మేయర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జు లై 9... తార్నాక %శ% రోడ్డు మెయిన్ రోడ్పై రోడ్లను ఆక్రమిస్తూ వ్యవహరిస్తున్న వీధి దుకాణాలు స్థానిక పౌరులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారానే ఫిర్యాదు తో రోడ్డుపై, ఫుట్పాత్ లపై దుకాణాలు పెట్టడంతో పాదచారులు నడవడానికి బాగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే కొంతమంది వ్యాపారులు చెత్తను రోడ్డుపై వేస్తూ పరిసరాల శుభ్రతను దెబ్బతీస్తున్నారు.ఈ పరిస్థితిని గమనించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి అధికారులతో కలిసి తార్నాక చౌరస్తా చేరుకుని ఆక్రమణలపై తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో తార్నాక ప్రధాన రహదారిపై అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ దుకాణాలను గుర్తించి వెంటనే తొలగించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ..."పౌరుల సౌకర్యం, నగర శుభ్రత కోసం ఇటువంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగిస్తాం. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, రోడ్లపై అక్రమ దుకాణాలు పెట్టడం అనేది తీవ్రంగా నిషేధించబడింది. అధికారులకు ఈ అంశంలో ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జీహెచ్ ఎంసి సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల నుంచి డిప్యూటీ మేయర్ ఈ స్పందనకు మంచి స్పందన లభించింది.



# చండూర్ మండల అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షులుగా వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ నియామకం

**నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ గారి చేతుల మీదుగా నల్గొండ జిల్లా చండూర్ మండలం అధ్యక్షులుగా వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ గారిని నియమించి నియామక పత్రాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గారు మాట్లాడుతూ రాబోయే కాలంలో గౌడ సామాజిక వర్గానికి సంబంధించిన గీత కార్మికులను అండగా ఉంటూ మరియు యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా ప్రోత్సహిస్తూ వారికి వెన్నంటే ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ అఖిల భారత గౌడ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి, గౌడ సామాజిక వర్గంతో కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధి పదంలో నడిపించే విధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చౌట బాలరాజ్ గౌడ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అయిలి మల్లిఖార్జున్ గౌడ్ పాల్గొన్నారు.



# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

కల్వకుర్తి వెల్దండ వార్త మిర్రర్ ప్రతినిధి:- తప్పిపోయిన బాలుడిని వెల్దండ పోలీసులు ఆ తల్లిదండ్రులకు అప్పగించారు.బుధవారం చెదురుపల్లి గ్రామానికి చెందిన 3 సంవత్సరాల బాలుడు రిత్విక్ ఇంటి దగ్గర తప్పిపోయినాడు. తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్పీ ఆదేశాల మేరకు కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, ఊరిలో కి వెళ్లి అనుమానంగా ఉన్న ప్రదేశాలను వెతికి బాలుడి ఆచూకీ కనుక్కొని క్షేమంగా తల్లిదండ్రులుకి అప్పగించారు. పోలీసుల పనితీరు పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి పోలీస్ అధికారి ఈ విధంగా వ్యవహరిస్తే మరింత మెరుగైన సేవలు అందుతాయని ప్రజలు భావిస్తున్నారు.



# ఘనంగా వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్ండెంట్ డాక్టర్ నాగేందర్ జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్, 9 జులై :వనస్థలిపురం జనరల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్, అడిషనల్ డి ఎం ఈ డాక్టర్ నాగేందర్ జన్మదినం సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ, ఈజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ మరియు మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ శాంతి కుమార్, ట్రెజరర్ నూకం బిక్షపతి, హెల్త్ సూపర్వైజర్ మనోజ్, శ్రీనివాస్ ఆర్థోపెడిక్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి రవీందర్ రెడ్డి, వెల్నెస్ సెంటర్ సిబ్బంది ఏరియా హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ హీబ, డాక్టర్.అనిత, డీ ఈ ఓ దిలీప్,సంధ్య,సరిత,భార్గవి,ఫార్మసిస్ట్ జగదీష్,నాగరాజు,వాసవి ప్రసన్న, లాబ్ సిబ్బంది నాగార్జున,శివయ్య, అశోక్,నర్స్ సువర్ణ,ఆఫీస్ అసిస్టెంట్స్ నర్సింగ్,నరసింహ రెడ్డి,అనిల్ సెక్యూరిటీ సిబ్బంది ప్రభాకర్, వెంకటేశ్వర్లు మరియు హౌస్ కీపింగ్ సిబ్బంది ఆనంద్, శ్రీలత,సుశీల,ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు డాక్టర్ నాగేందర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

### ఈ సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలి...

### నల్లగొండ పట్టణంలో పలుచోట్ల నిరసన ర్యాలీలు.. పెద్ద గడియారం సెంటర్లో సభ




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.... కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మె తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న లు డిమాండ్ చేశారు.బుధవారం సిఐటియు ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు, ఐఎఫ్టియు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు వివిధ రంగాల కార్మికులు పట్టణంలో భారీ ర్యాలీలు నిర్వహించి పెద్ద గడియారానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడు ముందుకు తెచ్చిందని అన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్సు టర్మ్ ఎంప్లాయ్మెంట్ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందని అన్నారు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తుందని అన్నారు లేబర్ కోడ్ ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని పారిశ్రామిక సంబంధాల కోడ్ అమనైతే 300 మంది లోపు పని చేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేచ్ఛగా కార్మికులను తొలగించవచ్చని పేర్కొన్నారు ఏర్పాటు రిజిస్ట్రేషన్ లను కఠిన తరం చేస్తుందని అన్నారు. కార్మికులు సమ్మె చేయడం సాధ్యం కాకుండా ఆంక్షలు విధిస్తుందని తెలిపారు సామాజిక భద్రత కోడ్ అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోయిందని అన్నారు వేతనాల కోడు లో కనీస వేతనం నిర్ణయించడానికి ఎలాంటి శాస్త్రీయత ప్రతిపాదన లేదు డాక్టర్ ఆత్రాయుడు ఫార్ములాను తుంగలో తొక్కారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు ఆర్ ఆచారి మాట్లాడుతూ దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని అన్నారు ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతమైందని కేంద్రానికి ఈ సమ్మె కనువిప్పు కలగాలని వెంటనే కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానాలు మార్చుకోవాలని లేనియెడల తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మొయినుద్దీన్ ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య టౌన్ కన్వీనర్ అవుటర్ రవీందర్ ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు పి వెంకట్రావు,ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బొంగురాల నరసింహ బ్యాంక్ ఎంప్లాయిస్ నాయకులు ఈశ్వర్ అలీముద్దీన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మిట్టపల్లి నందం శ్యాంసుందర్ వివిధ సంఘాల నాయకులు విజయలక్ష్మి ,గీతా రాణి మల్లీశ్వరి భిక్షం అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి , గుండె రవి, %చీ=జ% రాజు,కోట్ల అశోక్ రెడ్డి గంజి నాగరాజు రవి, సాగర్ల మల్లయ్య, సరిత కందుల నరసింహ, యాదయ్య,md జానీ, సౌజన్య , వి లెనిన్ పెరిక కృష్ణ పేర్ల సంజీవ ప్రేమలత మిరియాల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు

# మియాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ శివప్రసాద్ కు అభినందనల వెల్లువ



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ పై వచ్చిన శివ ప్రసాద్ కు స్త్రీ శక్తి మహిళా సంఘం అధ్యక్షురాలు సంగీత ఆధ్వర్యంలో బుధవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన తనకు ఈ ప్రాంత ప్రజలు స్థానిక నాయకులు నన్ను కలిసి సన్మానించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలోని ల్యాండ్ అండ్ ఆర్డర్ విషయంలో ఎంతటి వారైనా వారిపై ఉక్కు పాదం మోపేందుకు తన సిబ్బందితో తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని,ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోలీసులను మీ వారిగా గుర్తించి సమస్యాత్మక మైన విషయాన్ని, సమాచారంలను మాకు తెలియజేయాలని కోరారు. కొత్తగా వచ్చిన సి ఐ శివప్రసాద్ సన్మానించిన వారిలో శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు మారుతికుమార్,బండిరామకృష్ణ గౌడ్ లతో పాటు నాగమ్మ,బండారి సుశీల, సరోజనమ్మతో పాటు పలువురు మహిళలు హాజరైయ్యారు.బిజెపి నాయకులు..శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీస్ పెట్ డివిజన్ ప్రెసిడెంట్ బిజెపి నాయకులు కైతలాపూర్ జితేందర్ , మియా పూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ,రవి గౌడ్ , వ్యాపార వేత్తలు కలివేముల మనోహర్ గౌడ్, వీరమళ్ళ ప్రవీణ్ గౌడ్ లతో పాటు మరి కొంత మంది వివిధ పార్టీల కు చెందిన నాయకులు పోలీస్ స్టేషన్ కు వచ్చి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ శాలువా లతో సన్మానించి, పూల బొకే లు అందించి మిఠాయిలను తినిపించారు.

## వాసవి శ్రీ నిలయంలో ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



ఎల్బీనగర్, 9 జూలై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమం పరంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్రెడ్డి చెరగని ముద్ర వేశారని వైఎస్సార్ సిపి అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల అన్నారు. వైఎస్ఆర్ 76 వ జయంతి సందర్భంగా ఎల్ బి నగర్ నియోజకవర్గ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వాసవి శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీలో మంగళవారం రాత్రి నిర్వహించిన వై ఎస్ ఆర్ జయంతి వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్యామల పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లా డుతూ ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగ్ రోడ్, పింఛన్ పెంపు వంటి పథకాలతో ప్రజల మనసుల్లో వైఎస్సార్ శాశ్వతంగా నిలిచిపోయారని చెప్పారు. వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి వెంకటరామ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి పాలన అందించిన దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారని ఏ ముఖ్యమంత్రి చేయలే నంతటి సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన గొప్ప పరిపాలనాదక్షుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవీ శ్రీ నిలయం నివాసితులు పెద్ద ఎత్తున పాల్గొని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు. వాసవీ శ్రీ నిలయం పూర్వ అధ్యక్షులు కట్టా భరత్, సొసైటీ ఉపాధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, శంకర్ బీపంగి, ఇంజమూరి రఘునందన్, గంధం శ్రీనివాస్ రావు, అలి వేలుమంగ, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం వైయస్సార్ స్ఫూర్తి కార్యనిర్వాహక కమిటీ మరియు అభిమానుల ఆధ్వర్యంలో గంగాధర్ రెడ్డి, సుజిత్ కుమార్, పోల్ రెడ్డి, సైది రెడ్డి సునీల్ రెడ్డి మరియు వారి మిత్రుల సమన్వయంతో నిర్వహించారు. వైయస్సార్ జయంతి సందర్భంగా సభ అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ద్వారా అందరిని ఆదరించి, ఆత్మీయతను పంచారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హయాంలో కార్మికులకు గుర్తింపు లేకపోవడం విచారకరం

### దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతు తెలిపిన...సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 9 ...మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆమెతో మెప్మా సిబ్బంది మాట్లాడుతూ గత ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మా వేతనాల్లో కొంత మెరుగుదల ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో మాకు ఎలాంటి గుర్తింపు లేదని మమ్మల్ని అన్ని రకాల పనులు చేయించుకుంటూ, ఎటువంటి అదనపు వేతనం ఇవ్వకుండా, గతంలో ఇచ్చిన వేతనాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ప్రధానంగా చేసిన డిమాండ్లు:కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలిసమాన పనికి సమాన వేతనం కల్పించాలికనీస వేతనం ?26,000గా నిర్ణయించాలిరైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలినిత్యావసర ధరలను నియంత్రించాలిఆర్పీలకు G.O. 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలిరద్దయిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలిఈ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే గమనించి,మీ న్యాయమైన డిమాండ్లకు నేను పూర్తిగా మద్దతుగా నిలుస్తాను. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాను. మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన నిలబడి పోరాడతాను అంటూ భరోసా కల్పించారు.ఈ సమ్మెలో మున్సిపల్ కార్మొరేషన్ సిబ్బంది, మెప్మా ఉద్యోగులు, ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలి



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బోనాల పండుగ సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గ్రామ దేవాలయాల వద్ద కనీస వసతుల గురించి,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,గత సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా అరకొర వసతులతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు,శాంతి నగర్ , హుడా కాలనీ , గంగారం , మదీనా గూడ , హఫీజ్ పేట్ గ్రామం , ఆల్విన్ కాలనీ , ప్రజయ్ సిటీ , సాయి నగర్ లో గ్రామ దేవాలయాల పరిసరాలు శుభ్రపరచడం దేవాలయం వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం,దేవాలయాలకు వెళ్ళే రోడ్డు మరమ్మత్తు చేయాలి ,దేవాలయాల వద్ద మంచి నీరు ఏర్పాటు చేయాలి ,ముఖ్యంగా మహిళలు బోనాలు అమ్మవారికి సర్పించే వరకు సంబంధిత అధికారులను, దేవాలయం వద్ద ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలి అన్ని కోరారు.మైహోమ్ జెవెల్ నుండి సరస్వతీ విద్య మందిర్ వరకు నూతన రోడ్డు ఏర్పాటులో నాణ్యత పాటించాలి,మరియు మంజీర పైపు లైన్ రోడ్డు మైహోమ్ జెవెల్ నుండి సరస్వతీ విద్య మందిర్ వరకు నూతన రోడ్డు ఏర్పాటులో కనీస నాణ్యత పాటించకుండా , రోడ్డు గుంతల్లో బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ వేసి , గుంతలను పూడ్చుటంతో , రోడ్డు నాణ్యత లేకుండా , కొన్ని రోజులకు రోడ్డు మొత్తం డ్యామేజ్ అవుతుంది, కావున సంబంధిత అధికారులచే పర్యవేక్షించి సమస్యని పరిష్కరించగలరు అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , బీజేపీ నాయకులు నరసింహ యాదవ్ మరియు ఇతరులు పాల్గొన్నారు .

## ప్రసిద్ధి చెందిన వైష్ణవ దేవి అమ్మవారిని దర్శించుకున్న...-వంగూరి లక్ష్మణ్ యాదవ్ మిత్ర బృందం

### మహంకాళి... మహాలక్ష్మి... సరస్వతి మూడు రూపాల్లో వైష్ణో దేవి దర్శనం




హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : జమ్మూ – కాశ్మీర్ రాష్ట్రంలో ఉన్న వైష్ణవ దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన వంగూరి లక్ష్మణ్ యాదవ్, రామ్ రెడ్డి, మహికర్, కైలాష్ ఈ సందర్భంగా లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉందని అన్నారు, హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. ఈ ఆలయం ఉత్తర భారత్ లోని జమ్ము– కాశ్మీర్ రాష్ట్రంలో జమ్మూకు సుమారు 65 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఎత్తైన హిమాలయ పర్వత ప్రాంతంలోని త్రికూట పర్వత శేణిలో ఉంది. జమ్ము నుండి 50 కిలో మీటర్ల దూరంలో వున్న కాట్రా ప్రాంతానికి హెలి కాప్టర్లలో వెళ్లవచ్చు. ఇతర వాహనాలు వుంటాయి. అక్కడి నుండి కాలి నడకన, గుర్రాలమీద, పల్లకిల్లో ఎలాగైనా వెళ్లవచ్చు. ఇక్కడికి ఆలయం సుమారు 15 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈ దారి చాల కష్టతరమైంది. తిరుపతి కొండ ఎక్కేవారు గోవిందా గోవింద అని అరుస్తున్నట్లే ఇక్కడ కూడ కొండ ఎక్కేవారు జై మాతాజా అంటూ అరుస్తుంటారు. ఇంకా చాల దూరం వుందనగానే అమ్మవారి ఆలయం కనిపిస్తూనే వుంటుంది. ఈ ఆలయం వున్న ప్రాంతాన్ని భవన్ అని అంటారు. భక్తులను గ్రూపులుగా విభజించి వారికి ఒక నెంబరిస్తారు. దాని ప్రకారం భక్తులను ఆలయంలోనికి అనుమతిస్తారు. ఆలయం లోపలికి సెల్ ఫోన్లు, కెమెరాలు, అలాగే తోలుతో చేసిన ఏ వస్తువును అనుమతించరు. కనుక వాటిని కలిగి వున్నవారు వాటిని అక్కడే లాకర్లలో భద్ర పరుచు కోవచ్చు.వైష్ణో దేవి మూడు రూపాల్లో దర్శనమిస్తుంది. అవి మహాకాళి, మహా లక్ష్మి, సరస్వతి. ఆలయానికి వెళ్లే దారిలో ఇతర పురాతనమైన చిన్న ఆలయాలు కూడా ఉన్నాయి తెలిపారు వంగూరి లక్ష్మణ్ యాదవ్



## ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరాలి.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ గారి వార్డ్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల వారి ప్రత్యేక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023–2024 మరియు 2024–2025 సంవత్సరానికి గాను ప్రభుత్వం త్వరలో జమ చేయనున్నందున మహిళా సమైక్య సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణి కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రతి నెల బ్యాంకు వారు నిర్ధారించిన సమయంలోపే రుణాలు చెల్లించుకోవాలని లేదంటే రుణాలకు అర్హత కోల్పోతారని సూచించారు. అనంతరం దోమల వలన కలిగే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, శేరిలింగంపల్లి వార్డ్ లెవెల్ సమైక్య అధ్యక్షురాళ్లు, ఆర్ పి లు పాల్గొన్నారు.



## వెల కట్టలేనివి మాతృమూర్తి త్యాగాలు : అల్లం రాజయ్య

మందమర్రి జులై 9: వార్త మిర్రర్ ప్రతినిధి : అమ్మ భావన విశ్వజనీన మైనదని అమ్మ త్యాగాలు వెల కట్టలేనివని విరసం సభ్యుదు, ప్రముఖ విప్లవ రచయిత అల్లం రాజయ్య అన్నారు. మండలం లోని మామిడి గట్టు లో బుదవారం సదాశయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేహదానం చేసిన మందల అమృతమ్మ సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విప్లవోద్యమం విస్తరించిన తెలంగాణాలో అమృతమ్మ వంటి తల్లులు ఈ కాలం లో నిర్బంధాన్ని, భయాన్ని అనుభవిస్తూ త్యాగలు చేశారన్నారు. ఇటువంటి విప్లవ మూర్థుల త్యాగాన్ని అర్థం చేసుకోవడం తెలంగాణ సమాజం ముందున్న కర్తవ్యం అన్నారు.అమృతమ్మ తన కళ్ళను దానం చేసి ఇతరులకు చూపునిచ్చిందనీ, తన దేహాన్ని దానం చేసి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బీజేపి. క్రమశిక్షణా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గోనె శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ శ్యామ్ సుందర్ తన తల్లి నేత్రాలు దానం చేయడం అభినందనీయం అన్నారు. ఈ సభలో సదాశ య ఫౌండషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, రచయిత గురిజాల రవీందర్ రావు, మావోయిస్టు పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు శాత్వాజీ, పౌర హక్కుల సంఘం నేత మాధాన కుమారస్వామి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## శివసేన రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 9 ... రంగారెడ్డి జిల్లా సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఇంచార్జీగా నియమితులైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిశీలకులుగా ఉన్న నేపథ్యంలో అక్కడ నిర్వహించిన సమావేశాల గురించి చర్చించి రిపోర్టులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సమ్మె విజయవంతం

## సమ్మెతో నిర్మానుష్యంగా మారిన గని ప్రాంగణాలు.. సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ధర్నా ఆందోళనలు

మందమర్రి జులై: వార్త మిర్రర్ ప్రతినిధి : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సింగరేణిలో విజయ వంతం అయింది. జాతీయ కార్మిక సంఘాలు కార్మిక హక్కులు, చట్టాల పరిరక్షణ కోరుతూ ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బుధవారం సింగరేణిలో పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. సింగరేణి విస్తరించి ఉన్న ఖమ్మం,వరంగల్,కరీంనగర్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా స్తంభించింది. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయుసీతో పాటు అన్ని జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పాటై సమ్మె ఆవశ్యకతపై గత పది రోజులుగా గనులు డిపార్ట్మెంట్ల వారీగా గేట్ మీటింగ్ లు నిర్వహిస్తూ కార్మిక చట్టాల మార్పు వల్ల కలిగే నష్టాలను కార్మికులకు వివరిస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కుల పరిరక్షణకు సమ్మె ఆయుధ మని, సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కార్మికులకు వివరించడంతో మెజారిటీ కార్మికులు సమ్మెకు సన్నద్ధమై సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించి స్వచ్ఛందం గా సమ్మెలో పాల్గొనీ తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ ఉపరితలంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులతో పాటు, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పూర్తిగా నిలిచిపోయింది. కార్మికుల సమ్మెతో నిత్యం కళకళలాడే కోల్బెల్టు రహదారులు కార్మికుల సందడి లేక నిర్మానుష్యంగా మారాయి. జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్ల లో సమ్మె విజయ వంతం అయింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం నుంచి 1, 2 ,3 , భూపాలపల్లి కొత్తగూడెం మణుగూరు ఇల్లందు ఏరియాలలోని కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి స్తంభించి యజమాన్యానికి సుమారు 76 కోట్ల నష్టం వాటిల్లగా, కార్మికులు 13.07 కోట్లు వేతన రూపంలో నష్టపోయారు. సింగరేణి కార్మికులతో నిత్యం కళకళలాడే బొగ్గు గనులు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెకు మద్దతుగా నిలవడంతో సింగరేణిలోని బొగ్గు గనులు కార్మికుల సందడి లేక నిర్మానుష్యంగా మారాయి. నిత్యం కార్మికులతో కలకల లాడే గని ప్రాంగణాలు సమ్మె మూలంగా బోసిపోయి దర్శనమిచ్చాయి. గనుల్లో అత్యవసర కార్మికులు మినహా మిగతా కార్మికులు విధులకు హాజరు కాక పోవడంతో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచి పోయింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెకు మద్దతుగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరస నలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బెల్లంపల్లిలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. మందమర్రిలో సిఐటియు ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టగా, ఏఐటియుసి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం నుండి మార్కెట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. శ్రీరాంపూర్ లో సమ్మెకు మద్దతుగా కార్మిక



సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా చేపట్టి లేబర్ కోడ్ ల దిష్టి బొమ్మను దహనం చేశారు, మంచిర్యాల జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. రామగుండం 1, 2, 3 డివిజన్లలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం, ధర్నా నిర్వహించారు. భూపాలపల్లిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేపట్టారు. కొత్తగూడెం ఇల్లందు మణుగూరు ఏరియాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శ నలు, ధర్నాలు చేపట్టారు. కార్మిక సంఘాల ఆందోళనలతో సింగరేణి వ్యాప్తంగా మోడీ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నినాదాలతో మారుమోగింది. ఏది ఏమైన ప్పటికీ సింగరేణి వ్యాప్తంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయ వంతం కావడం తో జాతీయ కార్మిక సంఘాల లో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. ఇదే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించి 10 గంటల పని విధానానికి స్వస్తి పలికాల్సిన అవసరం ఉందని మెజార్టీ కార్మికులు అభిప్రాయ పడుతున్నారు.

**జీవో నెంబర్ 282 కు వ్యతిరేకంగా...**

నాలుగు లేబర్ కోడ్ లు అమలును నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతానికి కార్మిక సంఘాలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలోనే, రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ జిఓ నెంబర్ 282 జారీ చేసింది. నాలుగు లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, వేతన భత్యాలు వంటి పోరాడి సాధించుకున్న అనేక రకాల సౌకర్యాలు కోల్పోయే ప్రమాదం ఉందని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చి కేంద్రంపై ఒత్తిడి తెస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 282 జీవో జారీ చేయడం పట్ల కార్మిక వర్గం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని కార్మికులు మండిపడుతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీఓ 282 ను వెనక్కు తీసుకోవాలని కార్మిక వర్గం డిమాండ్ చేస్తుంది. లేకుంటే రానున్న రోజుల్లో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవో రుణాల22 ప్రభావం చూపెట్టకముందే వెంటనే జీవనం రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న విశ్వబ్రాహ్మణ చైతన్యయాత్ర

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ,కందిమల్లపల్లి , ఆంధ్ర ప్రదేశ్ వరకు జరుగుతున్న పాదయాత్ర విజయవంతంగా సాగుతుంది,ఈ కార్యక్రమంలో 4వ రోజు జరుగుతున్న పాదయాత్రలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొని కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర పాదయాత్ర విజయవంతంగా జరగాలనీ, ఈ పాదయాత్ర ద్వారా విశ్వకర్మ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే ఈ చైతన్య యాత్రకు ఎవరైనా పెద్దలు ఆర్థిక సహాయం చేయాలనుకుంటే విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారిని సంప్రదించాలని కోరారు, విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర విశ్వబ్రాహ్మణుల ఆర్థిక స్థావలంబనకు రాజకీయ సామాజిక సాధికారతకు కృషి చేసేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్.ఈ పాదయాత్ర నిర్వహిస్తోంది. విశ్వబ్రాహ్మణుల ఆకలి చావులు ఆత్మహత్యలు ఇకపై ఉండకూడదు అంటే మనందరం సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకొని ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడికి లబ్ధి చేకూరేలా మనం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు జరిగేటట్లు ప్రతి నిరుపేద విశ్వబ్రాహ్మణుడికి న్యాయం జరిగేట్లు మనం పోరాటం చేయాల్సిన



అవసరం ఉందని అన్నారు, అడుగడుగునా విశ్వబ్రాహ్మణులను రాజకీయ చైతన్య దిశగా నడిపించేందుకు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం విశ్వనాధుల పుష్పగిరి, రాచకొండ రాజశేఖర్, బాల నరసింహా చారి, ఆంజనేయులు ఆచారి, గుగ్గిళ్ళ సతీష్ చారి, రంజిత్ చారి మరియు విశ్వకర్మ నౌలెడ్జ్ సెంటర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, రాజేందర్ చారి, సునంద మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో విశ్వకర్మ సోదరులు సోదరీమణులు పాల్గొంటున్నారు.

# వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### లేబర్ కోడ్ బిల్లను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నిరసన

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న వివిధ రంగాల కార్మికులు

నవతెలంగాణ మియాపూర్ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టు బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు , ఏ ఐ టి యు సి, ఏ ఐ యు సి టి సంఘాల ఆధ్వర్యంలో చందానగర్ మున్సిపల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం నుండి వివిధ రంగాల కార్మికులను కలుపుతూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక బిల్లులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రంగాలలో ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నీ సందర్భంగా వామపక్ష కార్మిక సంఘం నాయకులు కృష్ణ, చందు, శివాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని సమ్మెలో భాగంగా చందానగర్లో ర్యాలీ నిర్వహించినమని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు స్వతంత్ర పోరాట కాలం నుండి కార్మికుల హక్కులను సాధించుకున్నారని వారు గుర్తు చేసుకున్నారు. సాధించిన కార్మిక హక్కులను కలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో




దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని వారు తెలిపారు. ఒకవైపు దేశంలో రోజుకి దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారుతుంటే ఆర్థిక పరిస్థితి దిగజారుతుంటే కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ కంపెనీల కోసం చట్టాలను మారుస్తూ కార్మికులను పూర్తిగా బానిసలుగా చేసే విధంగా విధానాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కార్మికులకు ఏమాత్రం సౌకర్యాలు కల్పించకపోగా కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొస్తూ పనిగంటలను పెంచుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం 10 గంటల విధానానికి 282జీవో తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు. కార్మికులంతా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ వామపక్ష సంఘాల నాయకులుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చల్లా శోభన్ గారు మరియు కార్మిక సంఘాల నాయకులు రాములు మురళి దశరథ నాయక్ నాగమణి శ్రీలత నీరజ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 9 : ఉపాధ్యాయులకు సంబంధించి ఏడాదిగా పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణం తోపాటు మండలం లోని కిష్టంపేట, అల్లీపూర్, ఆలూరు, తాట్లవాయి, భూపతిపూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో బుధవారం తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ , మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఉద్యోగం ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని కోరారు. తపస్ నాయకులు మాట్లాడుతూ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, లోన్లు, సరెండర్ లీవ్ బిల్లు టీజీఐఎల్సీ లోన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్లతో పాటు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగనున్న పదోన్నతుల ప్రక్రియ లో మొదట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను బదిలీ చేసిన తరువాత ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. పీఎస్ హెచ్ఎం ప్రమోషన్లలో బీఈడీ, డీఈడీలలో కామన్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ, మండల శాఖ అధ్యక్షులు కొండూరి రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మాదాసు ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.





# వరి నారు మడులను పరిశీలించిన ఎడిఎ

మందమర్రి జులై 9 : వార్త మిర్రర్ ప్రతినిధి

మండలం లోని సారంగపల్లి గ్రామ శివారు లోని వరి నారుమల్లను చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు భానోత్ ప్రసాద్ పరిశీలించారు. బుధవారం సారంగపల్లి గ్రామం లోని పలువురు రైతుల పొలాలను ఆయన పరిశీలించి మాట్లా డారు. వరి మొలక బాగా విచ్చుకున్న తదుపరి ఎత్తుగా తయారు చేసిన బెడ్ల వంటి నారుమల పై పలుచగా చల్లు కొని నారు పెంచుకోవాలని, రెండు నుంచి మూడు ఆకుల దశలో ఎకర నారుమడికి ఒకటి నుంచి రెండు కిలోల డిఏపి, అరకిలో పొటాష్ అందించా లని సూచించారు. వర్షాలు ఎక్కువగా వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండి నారు నీటిలో మునిగి కుళ్లి పోకుండా కాలువల ద్వారా నీటిని తీసి వేయాలని, ముఖ్యంగా నారు మల్ల లో ఐరన్, జింకు సూక్ష్మ పోషకాల లోపం ఎక్కువగా ఉంటుందని, నివారణకు బాగా చివికిన పశువుల పేడను నారుమడి తయారు చేసుకున్నప్పుడే బురద లో వేసుకోవాలని అన్నారు. లోప లక్షణాలు కనిపిస్తే సూక్ష్మ పోషకాల మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వరి నారు పైపాటుగా పిచికారి చేసుకోవాలని, నారు తీసి పొలములో నాటడానికి వారం రోజుల ముందుగా ఒక యు ఎకరా నారు మడికి 750 గ్రాముల కార్బోఫురాన్ గుళికలు పలుచగా నీరు ఉంచి చల్లుకోవాలని తద్వారా ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించు 5కోవచ్చునని, పురుగు %శీ%మందుల పిచికారి రూపంలో రైతుకి పెట్టుబడి కూడా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో కిరణ్మయి, ఏఈఓ ముత్యం తిరుపతి రైతులు కమల మనోహర్రావు, పుల్లారెడ్డి, రాజయ్య, ఆసంపల్లి రాజయ్య, మల్లారెడ్డి లు పాల్గొన్నారు.



# ఎస్ కే డి నగర్ లో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించిన టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి

ఎల్బీనగర్, 9 జులై: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంజూరు చేయించిన భూగర్భ డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీ వాసులతో కలిసి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద రెడ్డి పర్యవేక్షించారు . డివిజన్ పరిధిలోని డిపిఎస్ స్కూల్ వెనుక ఉన్న పార్కులో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మంజూరు చేసిన ఓపెన్ జిమ్ పనులు ప్రారంభించాలని మరియు లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ నుండి డిపిఎస్ స్కూల్ వరకు నూతన రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కోరడం జరిగింది. త్వరలో నే సమస్యలన్నీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు అరవింద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందరరెడ్డి, సెక్రటరీ, సుధాకరరెడ్డి, లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ చైర్మన్ సోమారెడ్డి, టెంపుల్ సెక్రటరీ జానకిరామారావు, టెంపుల్ కన్వీనర్ వెంకటేశ్వర్రావు, వెంకటరమణ, ఐ.జంగారెడ్డి, తులసిరెడ్డి, నారాయణరెడ్డి, కమలాకర్రావు, రఘుపతి రెడ్డి, ఈ. వెంకటరెడ్డి, హనుమాన్, కృపాకర్ రెడ్డి, వెంకటరెడ్డి, బాలిరెడ్డి, శెట్టప్ప, మోహనరెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాసరావు, రంగారెడ్డి, అమర్నాథ్, కటికరెడ్డి దేవేందర్ రెడ్డి, వెంకట హరి, భాస్కర్ గౌడ్, ప్రభుజీ, రమేష్ బాబు, మురళీ, గిరిధర్, ఐ. శ్రీనివాసరెడ్డి, నాగార్జున చారి తదిత రులు పాల్గొన్నారు.




# రాయికల్ లో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ మహా ర్యాలీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 9

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ మహా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ నుండి భారతమాత విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బన్న హరీష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ ఏబీవీపీ 76వ సంవత్సరం పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని అన్నారు. ఏబీవీపీ విద్యార్థుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ గుగ్గిళ్ళ మనోజ్, కార్యకర్తలు శశి, మనోజ్, రాజు, వంశీ, సంతోష్ పాల్గొన్నారు.



# కృష్ణవేణిలో ఘనంగా బోనాలు,గోరింటాకు వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 9జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఆషాడ మాసం పురస్కరించుకొని బుధవారం బోనాలు, గోరింటాకు పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలువురు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో హాజరు కాగా బాలురు పోతురాజుల వేషదారణలో ఆకర్షణగా నిలిచారు. బాలికలు అమ్మవారి అలంకరణలతో అబ్బురపరిచారు. తదనంతరం పాఠశాల కరస్పాండెంట్ జూపల్లి తిరుపతి రావు అమ్మ వారి ప్రతిమతో విద్యార్థులతో కలిసి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పండగలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పండగలను నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రైమరీ ప్రిన్సిపాల్ మాధవి విద్యార్థినులతో గోరింటాకు పండగను జరుపుకున్నారు. మహిళా ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులచే కలిసి చేతులకు గోరింటాకు పెడుతూ గోరింటాకు యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.